పోషకాహార లోపం పిల్లలను గుర్తించాలి

- డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్
- వైద్యాధికారులతో సమీక్షా సమావేశం

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 20 : తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించాలని వైద్యులు, సిబ్బందికి మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ సూచించారు. మంచిర్యాల జిల్లాలోని వైద్యాధికారులు, సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేండ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ పాఠశాలలో చేర్పించేలా, నీజనల్ వ్యాధుల విషయంలో ప్రోగ్రాం అధికారులు చర్చలు తీసుకోవాలని సూచించారు. మాతా శిశు సంరక్షణలో గర్భిణుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని పేర్కొన్నారు. వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుధాకర్, అనిత, కృపాబాయి, అరుణ, డీపీవో ప్రశాంతి, డీడీఎం ప్రవళిక, డెమో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రయాణికుల శ్రేయస్సే లక్ష్యం

ప్రయాణికులకు పూలు ఇస్తున్న డీఎం విశ్వనాథ్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 20 : ప్రయాణికుల శ్రేయస్సే ఆర్టీసీ లక్ష్యమని ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ అన్నారు. ప్రయాణికుల మర్యాద దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం బస్సులో ప్రయాణికులకు గులాబీ పూలు ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ మనుగడకు ప్రయాణికుల పాత్ర చాలా కీలకమని తెలిపారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రజలతో డ్రైవర్, కండక్టర్లు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రయాణికుల ఆదరణతోనే సంస్థ ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల చిరకాల కోరిక సొంతింటి కల

శ్రీరాంపూర్, డిసెంబర్ 20 : సింగరేణి కార్మికుల చిరకాల కోరిక సొంతింటి కల సాకారమయ్యే వరకు సీఐటీయూ పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీపై గురువారం సీఐటీయూ ఆందోళనల వాల్ పోస్టర్ విడుదల చేశారు. కార్మిక సంఘాలు కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల మారుపేర్లు సవరణ, అలవెన్స్‌లపై ఐటీ రద్దు చేయాలన్నారు. లేబర్ కోడ్‌ల సవరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. సీఐటీయూ ఏరియా అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. M/KA 201 OF 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch.
....Disputant.
AND
J. Banesh & Others
.... Opponents.
NOTICE
To,
Opponent No.1. Janampally Banesh, S/o. Mallaiah, H.No. 3-31/A, Gangipalli, Mdl:Jaipur, Dist:Mancherial. Tailoring & Daily Finance Business, Gangipalli, Mdl: Jaipur, Dist: Mancherial.
Opponent No.4. Gandham Raj Kumar, S/o.Rajamallu, General Mazdoor, Kasipeta Mine, The S.C.Co.Ltd., Mandamarri, Dist:Mancherial. H.No.1-151, Main Road, Komatichenu, Mdl: Kasipet, Dist: Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted **24 JAN 2025** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

నమస్తే తెలంగాణ CLASSIFIED
డాక్యుమెంట్స్ పోయినది
మామిడాల నర్సయ్య తండ్రి: నర్సయ్య, నివాసం శాంతినగర్, భానాపూర్, జిల్లా నిర్మల్ గారికి చెందినటువంటి 23-111, 23-112, 23-113, 23-114, యొక్క ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3277/2005 పడిపోయినది దొరికినవారు దయచేసి సంప్రదించండి. సెల్ నెం. 94411 79271
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

కన్నెపల్లి : జన్నాపూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

కన్నెపల్లి, డిసెంబర్ 20 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి, జన్నాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జజ్జరవెల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధచూపాలని, ప్రభుత్వం నూతనంగా అమలుచేస్తున్న కామన్ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి, డిసెంబర్ 20 : మున్సిపాలిటీ పరిధి 1, 4, 11, 20వ వార్డుల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ శ్వేతతో కలసి కలెక్టర్ కుమార్ దీపక్ పర్యవేక్షించారు. దరఖాస్తుదారుల వివరాలు యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 20 : ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటా సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని రాజంపేట గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తుదారుల వివరాలను యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సర్వే సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి, డిసెంబర్ 20 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను మున్సిపల్ ప్రత్యేక అధికారి, జడ్పీసీఈవో గణపతి పరిశీలించారు. సర్వే, ఆన్‌లైన్ చేయడం పట్ల సిబ్బందికి పలు సూచనలు చేశారు. కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, 21వ వార్డు ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్ డీ లక్ష్మీరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, డిసెంబర్ 20 : మండలంలోని శంకర్పల్లి, అందుగులపేట గ్రామంలో సర్వేను ఎంపీడీవో రాజేశ్వర్‌తో కలిసి జడ్పీ సీఈవో గణపతి పరిశీలించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు రాజేశ్, వీరేందర్ పాల్గొన్నారు.

తాండూర్, డిసెంబర్ 20 : సర్వేను వేగంగా పూర్తిచేయాలని ఎంపీవో అనిల్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని ద్వారకాపూర్‌తో పాటు, పలు గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు.

వాంకిడి, డిసెంబర్ 20 : వాంకిడి మండలంలోని కమాన, కోమటి గూడ, కనర్‌గాం గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య పనులపై దృష్టిపెట్టాలని, మురుగు కాలువల్లో చెత్త నిల్వలు తొలగించాలని కార్యదర్శులకు సూచించారు. అలాగే నర్సరీల పనులను పరిశీలించారు. ఏపీవో శ్రావణ్ కుమార్, కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు తదితరులున్నారు.

రాష్ట్రస్థాయిలో జిల్లాకు పేరు తేవాలి

రెబ్బెన : గోలేటి సీఈఆర్ క్లబ్‌లో క్రీడాకారులతో అధికారులు

హాజీపూర్ : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీఈటీలు

రెబ్బెన, డిసెంబర్ 20 : రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా క్రీడల అధికారి మీనారెడ్డి అన్నారు. రెబ్బెన మండలం గోలేటిలోని సీఈఆర్‌క్లబ్‌లో శుక్రవారం జిల్లాస్థాయి సీఎం కప్ ఎంపిక పోటీల్లో భాగంగా సెపక్ తక్రా, బ్యాడ్మింటన్, స్వమ్మింగ్‌పూల్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్, సింగరేణి పాఠశాల హెచ్‌ఎం రవితేజ, సెపక్ తక్రా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ భాస్కర్, కుమ్మరి మల్లేశ్, బాల్ బ్యాడ్మింటన్ జిల్లా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ సంపత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు బోగె ఉపేందర్, జిల్లా కార్యదర్శి కల్పన, పీడీలు లక్ష్మణ్, సత్యనారాయణ, అజయ్, ఠాగూర్ జితేందర్‌సింగ్, అంజలి, హరీశ్, ప్రభాకర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక..

హాజీపూర్, డిసెంబర్ 20 : మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న సీఎం కప్ జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలోల ప్రతిభ చూపిన హాజీపూర్ మండలం ముల్కల్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 60 కిలోల విభాగంలో అలుగునూరి అఖిల్ బంగారు పథకం, మొగిళ్ల చందు రజత పథకం సాధించారు. వీరితో పాటు పీడీ శ్రీకాంత్, పీఈటీ కిరణ్‌ను ప్రిన్సిపాల్ కుమ్మరి మోహన్, వైస్ ప్రిన్సిపాల్ నగేశ్, రమ్మరాణి, ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లితండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం సరికాదు

మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 20 : సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా ఆరోపించారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కే వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. డిప్యూటేషన్లు, సులభతరమైన పనుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల లెటర్లతో పైరవీలు ఎక్కువయ్యాయని, దీంతో సీనియర్ కార్మికులకు అన్యాయం జరుగుతున్నదన్నారు. కార్మికుల మద్దతు లేని సీఐటీయూ తమపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను యాజమాన్యంతో చర్చించి అమలు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, తమ మనోభవాలను దెబ్బతీసేలా విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు వంగరి రాజేశ్వర్‌రావు, అప్రోజ్‌ఖాన్, నర్సింగారావు, బాలకృష్ణ, నవీన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, యాదగిరి, చంద్రమౌళి, అనుదీప్, జక్కుల వెంకటేశ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థి చదువుకు ఫీజు చెల్లింపు

బెల్లంపల్లి, డిసెంబర్ 20 : శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో శిశు నుంచి పదో తరగతి వరకు ఒక పేద విద్యార్థికి ఫీజు చెల్లించనున్నట్లు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, పూర్వ విద్యార్థి, పూర్వ ప్రధానాచార్యులు నెల్లి రమేశ్ హామీ ఇచ్చారు. పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి కాల్‌టెక్స్ ఆధ్వర్యంలో చైల్డ్ హుడ్ క్యాన్సర్‌పై తిర్యాణి మెడికల్ అధికారి దాసరి యశ్వత్ చంద్ర ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు రమేశ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సభ్యులు రాజమల్లు, రాజేంద్రప్రసాద్, పరమేశ్వర్, మంచిర్యాల విభాగ్ అకాడమిక్ ఇన్‌చార్జి పూదరి సత్యనారాయణ, కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు



విద్యార్థి అంజిని అభినందిస్తున్న హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు

దండేపల్లి, డిసెంబర్ 20 : రాష్ట్రస్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ కుదండేపల్లి మండలం గుడిరేవు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జీ అంజి ఎంపికవగా, శుక్రవారం పాఠశాలలో హెచ్‌ఎం మల్లూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్‌లో విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. టాలెంట్ టెస్ట్‌కు ఎంపికవడంలో కీలకపాత్ర పోషించిన గైడ్ టీచర్ సల్మాను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

సైన్స్ ఉపాధ్యాయులకు రాష్ట్ర సెమినార్

నస్పూర్, డిసెంబర్ 20 : జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, స్పెషల్ ఆఫీసర్లకు రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో 'మన ప్రపంచంలో సైన్స్' అంశంపై సైన్స్ సెమినార్ నిర్వహించనుందని డీఈవో యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ సెమినార్ ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, తమ పరిధిలోని ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చి పాల్గొనేలా చూడాలని తెలిపారు. వివరాల కోసం సైన్స్ అధికారి మధుబాబును సంప్రదించాలని సూచించారు.

ఆర్కే 7గని తనిఖీ

ఆర్కే 7గనిని సందర్శిస్తున్న డీఎంఎస్ అధికారులు

శ్రీరాంపూర్, డిసెంబర్ 20 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-7 గనిని గురువారం డిప్యూటీ మైనింగ్ సేఫ్టీ(ఎలక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాశ్‌వర్మ సందర్శించి, తనిఖీ చేశారు. గని ఏజెంట్ రాజేందర్, మేనేజర్ తిరుపతితో కలిసి, గనిలోని పనిస్థలాలను సందర్శించారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ చర్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవిచరణ్, పిట్ ఈఈ ప్రవీణ్, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఈఈ రమేశ్, వర్క్‌మన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ పాల్గొన్నారు.

నేరాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

లక్షెట్టిపేట, డిసెంబర్ 20 : పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో శుక్రవారం షీటీంతో పాటు, మహిళా సాధికార హబ్ సంయుక్తంగా విద్యార్థులకు పలు మహిళా చట్టాలు, నేరాలు, షీ టీం పోలీసుల పనితీరుపై అవగాహన కల్పించారు. మహిళలను వేధింపులకు గురిచేస్తే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది శ్రావణ్‌కుమార్, జ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్‌రాబర్ట్‌తో పాటు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మూడ్రోజులు పత్తి కొనుగోళ్లు బంద్

జైనూర్, డిసెంబర్ 20 : మూడ్రోజులపాటు సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు జైనూర్ మార్కెట్ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నింగ్ మిల్లులో నిల్వలు పెరగడంతో శుక్ర, శని, ఆదివారాల్లో కొనుగోలు ప్రక్రియ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. మళ్లీ ప్రారంభించే తేదీని తెలుపుతామని, రైతులు గమనించాలని కోరారు.

చెన్నూర్‌లో రెండ్రోజులు..

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 20 : చెన్నూర్‌లోని పత్తి మిల్లుల్లో సీసీఐ పత్తి కొనుగోళ్లు శని, ఆదివారాలు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ యార్డు సెక్రటరీ రామాంజనేయులు శుక్రవారం ఒక ప్రకనటలో తెలిపారు. సోమవారం నుంచి యథావిధిగా కొనుగోళ్లు చేపడుతామని, రైతులు సహకరించాలని కోరారు.

నేడు గోలేటిలో దీపాలంకరణ పోటీలు

రెబ్బెన, డిసెంబర్ 20 : సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఏరియా గోలేటి భీమన్న క్రీడామైదానంలో శనివారం సాయంత్రం 5 గంటలకు దీపాలంకరణ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. గోలేటి డిస్పెన్సరీలో వెల్ బేబీ షో ఉంటుందని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగుల కొడుకులు, కుతుళ్లు, మనుమలు, మనుమరాళ్ల(4 ఏండ్లలోపు)ను తీసుకొని ఉదయం 11గంటలకు హాజరు కావాలని సూచించారు.

విజయవంతం చేయాలి

శ్రీరాంపూర్, డిసెంబర్ 20 : సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆ కార్మికుల సంఘం డివిజన్ కార్యదర్శి మహేందర్ డిమాండ్ చేశారు. ఈ నెల 23న సింగరేణి డే వేడుకల్లో కాంట్రాక్టు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపడుతామని తెలిపారు. ఈ మేరకు శ్రీరాంపూర్ ఓసీపీపై గురువారం సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. రాజేశం, ప్రభాకర్, సురేశ్, అశోక్, సమ్మయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ కిందపడి ఒకరు మృతి

దండేపల్లి, డిసెంబర్ 20 : దండేపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మంత్రి శేఖర్(35) ఇసుక ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శేఖర్ ఇసుక కోసం గుడిరేవు గోదావరిలోకి ట్రాక్టర్‌తో వెళ్లాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ఇసుకలో కూరుకుపోయింది. మరో ట్రాక్టర్ సాయంతో లాగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో శేఖర్ రెండు ట్రాక్టర్‌లకు మధ్యలో తాడు కడుతుండగా, వెనుక నుంచి ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన శేఖర్‌ను 108 అంబులెన్స్‌లో లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

విద్యుత్‌దాఘాతంతో ఒకరికి గాయాలు

కన్నెపల్లి, డిసెంబర్ 20 : కన్నెపల్లి మండలం బొత్తపల్లి గ్రామానికి చెందిన లట్కూరి రవి విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. రవి శుక్రవారం పొలంలో ట్రాక్టర్‌తో ధమ్ము (జంబు) కొడుతున్నాడు. ఈ క్రమంలో అక్కడే 11కేవీ విద్యుత్ వైర్లు కర్రల సాయంతో ఉండగా, ట్రాక్టర్‌ను రివర్స్ చేస్తుండగా, తగిలి విద్యుత్ తీగలు రవిపై పడ్డాయి. విద్యుత్ షాక్‌తో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు ప్రైవేటు వాహనంలో మంచిర్యాల దవాఖానకు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం రవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

యువకుడికి ఆర్థిక సాయం

చింతలమానేపల్లి, డిసెంబర్ 20 : మండలంలోని ధరంపల్లి గ్రామానికి చెందిన గుర్లె నితిన్, ఇటీవల బోదంపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ క్రమంలో కోమాలోకి వెళ్లగా, కరీంనగర్‌లోని కెల్విన్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి లక్షల్లో ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సమితి యూత్ సభ్యులు సోషల్ మీడియా ద్వారా ఆర్థిక సాయం కోరారు. దాతల నుంచి సేకరించిన రూ.42 వేలను శుక్రవారం కరీంనగర్‌లో యువకుడి కుటుంబానికి యూత్ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో గుర్లె శ్రీనివాస్, సాయి కిరణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పనికి తగిన వేతనం చెల్లించాలి

మందమర్రిలో నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు కార్మికులు

మందమర్రి, డిసెంబర్ 20 : సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పనికి తగిన వేతనం చెల్లించాలని ఆ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) జిల్లా నాయకుడు ఎండీ జాఫర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం మందమర్రి ఏరియాలోని సింగరేణి గ్రీన్ పార్క్‌లో ప్ల కార్డులతో నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాజేశ్వరి, భారతి, రాజేశం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కులపై అవగాహన

దహెగాం, డిసెంబర్ 20 : బీబ్రా జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు బాలికల హకుకలపై భరోసా టీం ఇన్‌చార్జి తిరుమల అవగాహన కల్పించారు. బాలికలకు ఆత్మస్థైర్యమే కొండంత అండ అని తెలిపారు. సమస్య ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించారు. ఉపాధ్యాయులు, భరోసా టీం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న భరోసా టీం సభ్యులు

పాఠశాల తనిఖీ

లక్షెట్టిపేట, డిసెంబర్ 20 : లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి, డీసీవో సంజీవరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థినులతో భోజనం, మెనూ గురించి ఆరా తీశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీవోతో ఎంపీడీవో సరోజ, ఎంపీవో శ్రీనివాస్, హెచ్‌ఎం శ్రీలత, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

చింతలమానేపల్లి, డిసెంబర్ 20 : మండలంలోని గూడెం గ్రామానికి చెందిన చౌదరి రూపేశ్ (25) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ తెలిపారు. రూపేశ్ కూలీ పనిచేస్తూ ఉండేవాడు. జీవితంపై విరక్తి చెందిన రూపేవ్.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. తండ్రి చౌదరి మొండి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కలప పట్టివేత

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 20 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధి తీగల్‌పహాడ్ విలేజ్ శ్రీరాంపూర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను శుక్రవారం అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. సజ్జనపు జగదీష్.. తన కొడుకు రాకేశ్‌కు చెందిన భవానీ ఇండస్ట్రీస్ పేపర్ ప్లేట్ల ఫ్యాక్టరీలో కలపను అక్రమంగా నిల్వ చేశాడు. ఈ విషయంపై ఫారెస్ట్ అధికారులకు సమాచారం రావడంతో దాడి చేశారు. పట్టుకున్న కలప విలువ రూ.2.5లక్షల ఉంటుందని మంచిర్యాల అటవీ శాఖ అధికారి రత్నాకర్ తెలిపారు. కలపను ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి, జగదీష్, రాకేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొనారు.

రెబ్బెనలో ఇసుక డంప్‌లు సీజ్

రెబ్బెన, డిసెంబర్ 20 : రెబ్బెన మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమచారం మేరకు మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖలు ఉమ్మడిగా దాడులు నిర్వహించాయి. కాగా, ఇందిరానగర్ వద్ద 35 ట్రాక్టర్ ట్రిప్పులు, రెబ్బెన పెట్రోల్ పంప్